**సెట్ - 2**

# వార్షిక పరీక్ష - ఏప్రిల్ 2011

**తరగతి : 8వ** | **విషయం : తెలుగు (ప్రథమ భాష)**
**మార్కులు : 100** | **సమయం : గం. 02.30 ని**

==========================================================

**I. పఠనావగాహన - భావవ్యక్తీకరణ** **20 మార్కులు**

**అ). ఈ కింది గేయాన్ని చదివి ప్రశ్నాలకు జవాబులు రాయండి.** **5 మా**

ఏ రాపిడి లేకుండా వజ్రం ఎలా మెరుస్తుంది?
ఏ అలజడి లేకుండా సంద్రం ఎలా నిలుస్తుంది?
నడిపించే చైతన్యం లేనిదె నడవదు ఈ సృష్టి -
ప్రేరణ లేకుండా నాదం ఎలా పలుకుతుంది?
ఏ స్పందన లేకుండా హృదయం ఎలా బతుకుతుంది?

1. పై గేయానికి శీర్షిక పెట్టండి?
2. సంగీత నాదం పలకలాంటే ఏం ఉండాలి?
3. హృదయంలో కదలిక లేకుంటే ఏమవుతుంది?
4. వజ్రం మెరవాలంటే ఏం కావాలి?
5. పై గేయ భాగం ఎందులోనిది? ఎవరు రాశారు?

**ఆ). కింది గద్యాంశాన్ని చదివి 5 ప్రశ్నలు రాయండి.** **10 మార్కులు**

అక్బర్, జహంగీర్, షాజహాన్ వంటి మొఘులు చక్రవర్తులు ఎందరో సంగీత విద్యాంసులను ఆదరించారు. అక్బర్ కొలువులో ఉన్న తాన్‌సేన్ ఎన్నో శాస్త్రీయ సంగీత రాగాలు పలికించాడు. ఎన్నో కొత్త రాగాలను కనిపెట్టాడు. షాజహాన్ చక్రవర్తి స్వయంగా సంగీతంలో మంచి ప్రావీణ్యత కల్గిన వ్యక్తి. సంగీత విద్యాంసులు లేనిరోజు స్వయంగా రాగాలాపన చేసి తన సంగీత ప్రావీణ్యాన్ని కనపరిచేవారు.

**ఇ). కింది పేరాను చదవండి. దీనిని సరళమైన వాక్యాలతో మీ సొంత మాటలలో రాయండి.** **5 మార్కులు**

క్రూరమైన రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సల్పడానికి "గోలకొండ" పత్రికను ఆయుధంగా చేసుకున్నారు రెడ్డిగారు. నిరంకుశ ప్రభువుల గుండెలపై గురిపెట్టిన ఫిరంగి గుండ్లుగా గోలకొండ సంపాదకీయాలు గణనకెక్కాయి. సుమారు రెండువేల వరకూ ఉన్న ఈ సంపాదకీయాలు వారి నిర్భయతకు, నిష్పక్షపాత ధోరణికీ, మాతృదేశాభిమానానికీ నిదర్శనాలు.

**II. స్వీయరచన - వ్యవహార రూపాలు** **50 మార్కులు**

**అ). కింది పద్యాన్ని రాసి భావం రాయండి.** 10 మార్కులు

"ఆరంభింపరు నీచ ..............................................................

.............................................................................................

.............................................................................................

.........................................................................................గావునన్

**ఆ). కవల పిల్లలు కథను "8" వాక్యాలతో రాయండి.** 8 మార్కులు

**ఇ). భాగ్యలక్ష్మీనగర్ కాలనీ ప్రజలు డ్రైనేజి సమస్యలతో సతమవుతున్నారు. రజని ఈ సమస్యల గురించి మున్సిపల్ కమీషనర్‌తో చర్చించింది. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణను రాయండి.** 8 మార్కులు

రజని : నమస్తే సార్!

కమీషనర్ : నమస్తే!

రజని : ...........................................................................

కమీషనర్ : ...........................................................................

రజని : ...........................................................................

కమీషనర్ : ..............................................................................

రజని : ..............................................................................

కమీషనర్ : ..............................................................................

రజని : ..............................................................................

కమీషనర్ : ..............................................................................

**ఈ). బాలకార్మికత నిర్మూలనకు నీవేం చేస్తావు?** 8 మార్కులు

**ఉ). కింది వారిలో ఒకరి గురించి వ్యాసం రాయండి.** 8 మార్కులు

1) లూయి బ్రెయిల్ 2) వీరనారి - ఝాన్సీ లక్ష్మీబాయి

**ఊ). మీ పాఠశాలలో ఉండే ఏదైనా ఒక సమస్య గురించి జిల్లా విద్యాశాఖాధికారిగారికి ఒక లేఖ రాయండి.** 8 మార్కులు

**III. పదజాలాభివృద్ధి - వాక్యరచన 15 మార్కులు**

**అ). కింద ఇచ్చిన పదాలతో సొంత వాక్యాలు రాయండి.** 4 మార్కులు

1) సమస్య 2) పరిణామాలు 3) శత్రుత్వం 4) ప్రేరణ

**ఆ) గీతగీసిన పదానికి వికృతి పదం రాసి దానిని ఉపయోగించి వాక్యం రాయండి.**

**విద్య మానవులకు కీర్తిని, సుఖాన్ని ఇస్తుంది.** 2 మార్కులు

విశాఖ పట్టణం సముద్రం ఒడ్డున ఉంది.

**ఇ) కింది వాక్యంలో గీతగీసిన పదానికి రెండు పర్యాయ పదాలు రాయండి.** 2 మార్కులు

వరాహం బురదనే మెచ్చుతుంది. పన్నీరు మెచ్చదు.

**ఈ) కింది వాక్యంలో గీతగీసిన పదానికి రెండు నానార్థాలు రాయండి.** 2 మార్కులు

తుఫాను నిన్నరాత్రే తీరం దాటింది.

**ఉ) కింది జాతీయాలతో సొంత వాక్యాలు రాయండి.** 3 మార్కులు

1) ఒప్పులకుప్ప 2) బంగారుబొమ్మ 3) ఆరితేరు

**ఊ) కింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదానికి వ్యతిరేక పదం రాసి మళ్లీ వాక్యం రాయండి.** 2 మార్కులు

1. సరళకు తల్లిదండ్రులు ఆదరణ లభించింది.
2. ఆటలో గెలిచినందుకు పిల్లల ఆనందంతో గంతులు వేశారు.

**IV. భాషాంశాలు** **15 మార్కులు**

**1). కింది వాక్యాలను కలిపి రాయండి.** 4 మార్కులు

అ) పాప పాలు తాగితున్నది. పాపనిద్రపోతున్నది.

ఆ) టీచరు క్లాసుకి వచ్చింది. టీచరు పాఠం చెప్పలేదు.

ఇ) పంటలు పండాలి. రైతులు సంతోషిస్తారు.

ఈ) పుస్తకాలు తెమ్మని రవికి డబ్బు ఇచ్చాను. రవి పుస్తకాలు తీసుకొని రాలేదు.

**2). కింది వాక్యాలను పంది మాట్లాడుతున్నట్లుగా మార్చి రాయండి.** 2 మార్కులు

పంది పేరు మానవుల నోట్లో నలిగిపోయింది.

పంది అని పిలిస్తే తిట్టినట్లు ఉంటుంది. అలాపిలవకండి వరాహం అని పిలవండి.

**3) కింది వాక్యాలలో సరైన విభక్తులు రాయండి.** 2 మార్కులు

మాబడి... ఐదు తరగతులు ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు...

కలిసి మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. బడి... ఆనుకొని పెద్ద మురికి కాలువ ఉంది. ఈ కాలువ ... ఊరి మురికి నీరంతా వచ్చి చేరుతుంది.

**4) కింది పదాలను విడదీసి రాయండి. సంధికార్యం తెలపండి?** 2 మార్కులు

అ) కార్యాలయం ఆ) మహేశ్వరం

**5) కింది పద్యపాదానికి లఘు, గురువులను గుర్తించి గణవిభజన చేయండి.** 2 మార్కులు

సంతత బుణ్యశాలి యొక జాడను సంపద వాసిపోయి తా.

**6) రూపకాలంకార లక్షణం రాయండి.** 2 మార్కులు

**7. కింది సమాస పదానికి విగ్రహ వాక్యం రాయండి.** 1 మార్కు

చదువుసంధ్యలు

***